

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్

## కామారెడ్డి

శుక్రవారం 18 జూలై 2025 7 పేజీలు




# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గట్టేక్కనా..





### - అటు పోచారం వర్గం, ఇటు రవీందర్ వర్గం

### - అధికార,ప్రతిపక్ష పార్టీలకు చావో రేవో

**సూర్య,బీర్కూర్**

రెండు వర్గాల అంతర్గత విభేదాలతో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి లబ్ధి చేకూరేనా అని పార్టీ నాయకులలో, కార్యకర్తలలో ఆందోళన రేకెత్తేస్తుంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు వస్తున్నందున రాబోవు ఎలక్షన్లలో పోటీ చేయాలనుకునే వ్యక్తి ఆందోళన చెందుతున్నాడు. ఒకే పార్టీలో రెండు వర్గాలు ఉండడం వల్ల కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయాలనుకున్న వ్యక్తి ఒక వర్గం నుండి నిలబడితే ఇంకొక వర్గం ఓట్లు తనకు పడతాయా అనే ఆలోచనలో ఉన్నాడు. గతంలో స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గులాబీ పార్టీలో ఉండడంతో అనేకమంది కార్యకర్తలు నాయకులు బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేయడానికి ముందుకు వచ్చేవారు. పరిస్థితులు మారడంతో పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఒకే పార్టీలో రెండు వర్గాలుగా ఇటు పోచారం వర్గం, రవీందర్ రెడ్డి వర్గం నువ్వా నేనా అన్న విధంగా బాన్సువాడ నియోజకవర్గంలో రాజకీయాలు నడుస్తున్నాయి. 2లో..

సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం

# బోనాల పండుగ

### - నవ దుర్గ దేవి ఎంతో మహిమాన్వితం

### - నవదుర్గ దేవి ఆలయంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, సీపీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ లో సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల పండుగ అని నవ దుర్గ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండగ ఘనంగా నిర్వహించడం గొప్ప విషయం అని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, సీపీ సాయి (మిగతా 2లో)





# అధికారం లేని ప్రజాప్రతినిధులను నమ్మొద్దు..

### - ఆర్మూర్‌లో నాయకుల ముసుగులో దొంగల ముఠా

### - ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..

### - పలు 10 శాతం లేఅవుట్ స్థలాల పరిశీలన.



**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

అధికారం లేని ప్రజా ప్రతినిధులను నమ్మి మోసపోవద్దని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. కొందరు అధికార పార్టీ ముసుగులో ప్రజలను మోసం చేసే ప్రయత్నంలో ఉన్నారని (మిగతా 2లో)

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

### - మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే

**సూర్య రెంజల్**

గ్రామాల అభివృద్ధి చేపట్టేందుకై పలు అభివృద్ధి పనులకు భూమి పూజను బోధన్ ఎమ్మెల్యే, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి చేపట్టారు. గురువారం రెంజల్ మండలంలోని తాడిబిలోలీ గ్రామంలో ఎస్సీ కాలనీలో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించేందుకై నిధులను (మిగతా 2లో)



# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గట్టెక్కెనా

**సూర్య,బీర్కూర్**

పోచారం వర్గం అలాగే బాలరాజు వర్గం ఒకటిగా రవీందర్ రెడ్డి వర్గం మరొక వర్గం గా నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయాలు నడుస్తున్నాయి. బాహటంగానే విమర్శలు ఒకరిపై ఒకరు ఎక్కుపెడుతున్నారు. ఈ రెండు వర్గాలతో ప్రత్యర్థి పార్టీలకు ఒక విధంగా లబ్ధి చేకూరుతుందని స్థానిక నాయకుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఒకే పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేసిన ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని పోటీ చేయాలనుకునే అభ్యర్థి జనాలను మచ్చిక చేసుకోవడానికి ఏదో ఒక రూపంలో స్థానిక నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారు. రాబోవు ఎన్నికలలో ఏ పార్టీ నుంచి పోటీ చేయాలనే అనిచ్చితి పార్టీ నాయకుల లో కనబడుతుంది. మూడు పార్టీలకు చెందిన నాయకులలు స్థానిక ఎన్నికలలో నిలబడాలంటేనే గుబులు రేపుతుంది. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు, భారతీయ జనతా పార్టీలో నాయకత్వం లోపాలు, అలాగే టిఆర్ఎస్ పార్టీలో నియోజకవర్గ ఇన్చార్జ్ లేకపోవడం వలన పోటీకి నిలబడాలనుకున్నవారు వెనుకంజ వేస్తున్నారు. పోటీ చేయాలనుకునే వ్యక్తి ఆస్తులు అమ్మి నిలబడడానికి సిద్ధపడుతున్నాడు. ఒకప్పుడు రాజకీయం వేరేలా ఉండేదని ఇప్పుడు రాజకీయం డబ్బుతో కూడుకున్నదని, ఓటరు దయ ఎటువైపు ఉంటే అటు వైపు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పార్టీల నుండి నిలబడే అభ్యర్థులు ఖర్చుకు వెనకాడకుండా గత సంవత్సరం నుండి ఎన్నికల కోసం వేచి చూస్తూ గ్రామాలలో డబ్బులు ధారపోస్తున్నారు. రాబోవు రెండు నెలలు గ్రామాలలో ఎన్నికల సందడి వాతావరణం నెలకొంటుందని ప్రతి ఒక్కరు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పరంగా కాకుండా ఉత్తమమైన వ్యక్తిని ఎన్నుకోవడంతో గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని జనాలు కోరుకుంటున్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్ల వల్ల ఇటు అధికార పార్టీకి, అలాగే ప్రతిపక్ష పార్టీలకు చావో, రేవో అన్నట్లు తయారయ్యింది.

# సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల పండుగ

***(మొదటి పేజి తరువాయి)***

చైతన్య అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని పాత కలెక్టరేట్ లో ఆనవాయితీగా నిర్వహించే బోనాల ఉత్సవాలను నవదుర్గ దేవీ ఆలయ కమిటీ చైర్మన్, టిజీఓ అద్యక్షులు అలుక కిషన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి బోనాలు తీసి, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర టిజీఓ అద్యక్షులు ఏలూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారయణ హాజరై బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే నవ దుర్గ దేవి ఎంతో మహిమగల అమ్మవారు అన్నారు. కోరిన కోరికలు తీరుస్తూ, పాత కలెక్టరేట్ లో ఈ ఆలయం ఉండటంతో పండగ వాతావరణం ఉండేదని అన్నారు ప్రభుత్వ ఉద్యోగులకు ధైర్యాన్ని అందిస్తూ ఒకప్పుడు చిన్నగా ఉండే అమ్మవారి ఆలయం ఆలయ కమిటీ నిర్వాహకుల కృషితో ఆలయ నిర్మాణం చేపట్టడం అభినంద నీయ విషయమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు జిల్లా కలెక్టరేట్ ఈ ప్రాంతంలో ఉండేదని తాను బదిలీపై వచ్చిన తర్వాత అధికారుల ద్వారా తెలిసిందని ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో దైవ సన్నిధిలో కలెక్టర్ కార్యాలయం అప్పుడు ఉండడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అప్పట్లో కలెక్టరేట్ ఇక్కడ ఉన్న సమయంలో ఆలయ అబివృద్ధికి పనిచేసిన కలెక్టర్లకు, ఇతర అధికారులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు అందరూ ఒక్కటిగా ఒకే కుటుంబంలా బోనాల పండగ జరుపు కోవడం సంతోషం అనిపించిందని, గత ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నటువ ంటి బోనాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నమన్నారు.బోనాలు అనేవి మన తెలంగాణ ఈ కార్యక్రమంలో టిజీఓ అద్యక్షులు, ఆలయ కమిటీ చైర్మన్ అలుక కిషన్, ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్, కోశాధికారి ఉమా కిరణ్, ఉపాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, సలహాదారులు ఆకుల ప్రసాద్, సభ్యులు నెతుకుంట దాస్, జయింట్ సెక్రటరీ గంధం వెంకటేశ్వర్లు, మహిళ ఉద్యోగులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూర్‌లో బగ్గుమన్న రాజకీయ నిప్పు

## - కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ మధ్య ఘర్షణ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని గత కొన్ని రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పచ్చల నడుకుడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం వెళ్లినప్పుడు గల్ఫ్ బాధితుల అంశం పై రాజుకున్న నిప్పు బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య బగ్గు మంది గల్ఫ్ బాధితులకు ఎక్స్రేషియా చెల్లిం చడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయ ుడం తో కాంగ్రెస్ నాయకులు దీనికి సవాలుగా కను విప్పు కార్యక్రమాన్ని ప్రకటించి గురువారం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇంటికి వెళ్లి చేసిన పనులపై ఎమ్మెల్యేకు కనువిప్పు కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు .అంతేకాకు ండా బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెర వేర్చడంలో విఫలమైనందున అదేవిధంగా గల్ఫ్ బాధితులకు అందించని సహాయాన్ని అందని బాధితుల ద్వారానే నిరూపిస్తామని బి ఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు .ఈ విషయంపై వ ఇరు పార్టీల మధ్య ప్రసారమాధ్యమాల దినపత్రికల ద్వారా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ పోరున డిచినప్పటికి ఇది కాస్త దుమారం చెలరేగింది. కానీ ఇది కాస్త అగ్గిలో ఆజ్యం పోసినట్టు కావడంతో రెండు పార్టీల నేతలు సై అంటే సై అంటూ కాలు దువ్వరు. గురువారం రెండు పార్టీల నేతలు వేల్పూర్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద చర్చించడానికి ఒకరినొకరు సవాల్ విసురుకున్నారు. ఈ విషయం కాస్త పెద్దది కావడంతో నిజాంబాద్ సీపీ 166 బిఎన్ఎస్ చట్టం కింద ఆంక్షలు విధించి ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా ఉదయం 5 గంటల నుండి అటు కాంగ్రెస్ నాయకులను



బిఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. అయినప్పటికీ టిఆర్ఎస్ నాయ కులు కార్యక ర్తలు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పోలీసుల కళ్ళ కప్పి ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలను సంధించుకోవడంతో అధి కాస్త పెద్దదిగా మారి తీవ్ర ఉద్రిక్తకు దారితీసింది .కాంగ్రెస్ నేతలు చట్టాన్ని ధిక్కరించి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటికి గల్ఫ్ బాధితుల నేత నంగి దేవేందర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఇంటికి రహస్యంగా వెళ్లడంతో అక్కడ ఉన్న కార్యకర్తలు వారిని గుర్తించి చితక బాధడంతో వాతావరణ ఒక్కసారిగా వేడెక్కింది. టిఆర్ఎస్ కార్యకర్తల్లో కలిసిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు ఇద్దరు టిఆర్ఎస్ నాయకులు చేస్తున ్నటువంట ఆంతరంగిక విషయాలను వారి సెల్ఫో న్ ద్వారా చిత్రీకరించడంతో దాడి చేసినట్లు తెలి పారు. ఒక్కసారిగా పోలీసులు అక్కడికి చేరుకొని కాంగ్రెస్ నాయకుల ను ఇద్దరినీ బందోబస్తు ఏర్పాటు చేసి బయటికి పంపించారు. కాంగ్రెస్ నాయకులను కొడుతున్న సందర్భంలో అలికిడి విన్న ప్రశాంత్ రెడ్డి ఇంటి పై నుండి కాంగ్రెస్ నాయకులను కొట్టవద్దని టిఆర్ఎస్ నాయకులకు సూచించడంతో సమస్య సద్దుమణిగింది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలపై రౌడీయిజాలపై టిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు . కాంగ్రెస్ నేతలు దీనికి ప్రతిగా ప్రజలకు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోనే వివరిస్తామని తెలియజే యడంతో ఓర్చుకోలేని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల ద్వారా కాంగ్రెస్ కార్యకర్తల పై దాడి చేయించారని అన్నారు. అయితే దీనిపై బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరు సవాళ్లు విసురుకోగా ముందస్తు అరెస్టులు ఎందుకు చేయించారని బిఆర్ఎస్ నాయకులు విమర్శన వస్త్రాలను సంధించారు. అయితే రెండు పార్టీల మధ్య ఉన్న అంతర్గత పోరు తెరపైకి రావడంతో పోలీస్ శాఖ పసిగట్టి ఇరు పార్టీల మధ్య గొడవలు కాకుండా చేసిన ప్రయత్నం చివరకు ఫలించింది. పార్టీల గొడవలు కార్యకర్తల మధ్య దూరాన్ని పెంచుతాయే తప్ప నేతల మధ్య కాదు అనేది అర్థం చేసుకునేవారు లేరు .ఈ గొడవల వల్ల సమాజానికి రాబోయే రాజకీయ అరంగ్రేటం చేసే యువ నాయకు లకు ఇది ఒక్క పెద్ద మచ్చ ని చెప్పవచ్చు. 45 సంవత్సరాల రాజకీయ నీడ లో ఇంతవరకు ఇటువంటి గొడవలను చూడ లేదని రాజకీయ ఉద్దండులు పెదవి వివరి స్తున్నారు. ప్రజల అభివృద్ధి కోసమై పాటుపడే నాయకులు వారి వారి కార్యకర్తలను అదుపులో ఉంచుకొని సంయమనం పాటించా ల్సిందిగా చెప్పడం పోయి ఘర్షణ వాతావరణాన్ని కలిగించడం అనేది ప్రజలకు తప్పుడు సందేహం వెళుతుందనేది నేతలు గమనించకపోవడం విడ్డూరం. గొడవలు జరుగుతున్న సమయంలో ఆర్మూర్ ఎసిపి ఇరువర్గాలను హెచ్చరించి ఎవరికి వారు పక్కకు తప్పుకోవాల్సిందిగా చెప్పడంతో వివాదం సద్దుమణిగింది అయినప్పటికిని పోలీస్ శాఖ వేల్పూర్ గ్రామంలోని విధించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన భద్రతను కొనసాగిస్తున్నారు.

# అధికారం లేని ప్రజాప్రతినిధులను నమ్మొద్దు..

***(మొదటి పేజి తరువాయి)***

చెప్పారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో గురువారం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆర్మూర్ లో కబ్జాకు గురైన పలు 10% లే ఔట్ స్థలాలను పరిశీలించారు. గత ప్రభుత్వ హాయంలో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను వెంటనే అధికారులు స్వాధీనం చేసుకొని మొక్కలు నాటాలని సూచించారు. పార్కులు, చెరువు శివారులోని స్థలాలు కబ్జాకు గురయ్యాయనే ఆరోపణపై అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్మూర్ లో కొందరు నాయకుల దొంగల ముఠా తయారైందని ఆరోపించారు. ప్రజలను అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. పాత దొంగల ముఠానే కండువా మార్చి కొత్తగా అవతారమెత్తారని ఘాటుగా విమర్శిం చారు. సీఎం రేవంత్ రెడ్డి నూతనంగా తీసుకొచ్చిన హైడ్రా ద్వారా జీవో నెంబర్ 99 ప్రకారం పార్కులు, 10% ప్రభుత్వ స్థలాలు కబ్జా చేయడం నేరమన్నారు. అక్రమ నిర్మాణాలు సైతం నేరమేనన్నారు. అలాంటి వాటిని గుర్తించి కూల్చివేయడం జరుగుతుందని హెచ్చరించారు. గత ప్రభుత్వ హాయంలో మంజూరైన నిధులతోనే పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. నాణ్యత విషయమై ప్రజల ఆరోపణలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రజలు ఎవరైనా కుల సంఘాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాలు కావాలంటే తనను సంప్రదించాలన్నారు. వారికి ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తామని సూచించారు. రాబోయే ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు అమ్మేవారిని, మనుషుల ప్రాణాలు తీసే వారిని, అవినీతికి పాల్పడే వారిని ఎన్నుకోవద్దని సూచించారు. ఎమ్మెల్యే వెంటా అధికారులు బిజెపి నాయకులు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

***(మొదటి పేజి తరువాయి)***

కేటాయించడం జరిగిందని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లో భాగంగా 15 లక్షల రూపాయలతో సీసీ డ్రైనేజీల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలను సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. సీసీ డ్రైనేజీ నిర్మాణ సమయంలో ఎటువంటి నాణ్యత లోపం లేకుండా పనులను చేపట్టాలని ఎమ్మెల్యే అన్నారు. కాలనీలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ను తొలగించి, వేరే చోటుకు మార్చాలని లేనియెడల, కాలనీ ప్రజలు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని మహిళలు ఎమ్మెల్యేకు తెలిపారు.ఎస్సీ కాలనీలో రోడ్లు కూడా లేవని సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బీన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షులు ధనుంజయ్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్, కాంగ్రెస్ బోధన్ యూత్ అధ్యక్షులు కార్తీక్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్ కుర్మే శీను, ఎంపీడీవో కమలాకర్, పి ఆర్ డిఈ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఓడెక్క మోహన్, నరసయ్య, శ్రీనివాస్, రవి గౌడ్, నితిన్, కుదుస్, యోగేష్, పౌలు, వెంకట్, అనిల్, సాయ గౌడ్, షబ్బీర్, సద్దాం, శ్రీకాంత్, సాయిలు, గంగా కిషన్, హన్మ%శీ%డ్లు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సూర్య కథనానికి స్పందన

**సూర్య బాల్కొండ**

సూర్య దినపత్రికలో నేడు ప్రచురించిన తృటిలో తప్పిన ప్రమాదం అనే శీర్షికకు అధికారుల నుండి స్పందన వచ్చింది పాఠశాలకు షోకాజ్ నోటీసులు అందజేసిన విద్యాశాఖ అధికారులు. బాల్కొండ మండల కేంద్రంలో ఒక ప్రైవేటు పాఠశాల పక్కనే ఉన్న దుకాణంలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించిన విషయం విధితమే అయితే వందలాది మంది విద్యార్థులు ఉన్నటువంటి పాఠశాలకు అనుకొని ఉన్న ఈ షాపులో పాఠశాల వేళల్లో ఇదే అగ్ని ప్రమాదం జరిగి ఉంటే పెద్ద ఎత్తున నష్టం జరిగేదని సూర్య దినపత్రిక ఈ విషయాన్ని వెలుగులో తెచ్చేసరికి గురువారం మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ హుటాహుటిన ఆ పాఠశాలను సందర్శించి అక్కడున్నటువంటి షాపులను పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని తొందరగా ఈ షాప్ లను వేరే ప్రాంతానికి మార్చేయాలని లేకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాఠశాల యజమాన్యానికి షోకాజు నోటీసు అందజేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రైవేట్ పాఠశాలలు నిబంధనల ప్రకారం లేని వెంటనే పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



SHOWCAUSE NOTICE

Lr.No: 35/2025

Dated: 17-07-2025

Mandal Educational Officer
M.P. BALKONDA

Received copy

HEAD MASTER
SHAMBHAVI HIGH SCHOOL
BALKONDA, Dist: Nizamabad

సూర్య ఎఫెక్ట్

# విద్యార్థుల సామర్థ్యాలను తగ్గట్టు బోధించాలి

**-కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభారాణి**

**సూర్య,లింగంపేట్**

విద్యార్థుల సామర్థ్యాలను తగ్గట్టు బోధన చేయాలని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభారాణి ఉపాధ్యాయులకు సూచించారు.గురువారం లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల,రాంపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రార్థన సమయంలో పాల్గొన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ప్రతిరోజూ యూనిఫామ్ ధరించి క్రమశిక్షణతో ఉండాలని తెలిపారు.9 వ తరగతి గణిత క్లాస్ రూమ్



అబ్జర్వేషన్ చేసారు.పాఠశాలల్లో మౌలిక వసతులు పరిశీలించి పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.పాఠశాలలో అన్ని రకాల రిజిస్టర్స్,అప్డేట్ చేయాలని తెలిపారు.నోట్ బుక్స్,టెక్స్ట్ బుక్స్,వర్క్ బుక్స్,యూనిఫామ్ ఇతర ఆన్లైన్లో పెండింగ్ ఉన్న వాటిని వెంటనే ఆన్లైన్లో చేయాలన్నారు.ప్రతిరోజు వంటగది శుభ్రంగా ఉంచుతు రుచికరమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఆదేశించారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజయ్య, దామోదర్, స్వప్న,ఉపాధ్యాయులు నరసింహులు, రామ్మోహన్,పద్మ,శ్రీనివాస్,శివనంద,లావణ్య, సిఆర్పి సత్యం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య రెంజిల్**



మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గుజ్జుల సాయి రెడ్డిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. గురువారం మండలంలోని తాడి బిలోలి లో పలు అభివృద్ధి పనుల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు సాయ రెడ్డి  ఇంటికి వెల్లి పరామర్శించారు. అనారోగ్యానికి గురికవడంతో శాస్త్ర చికిత్స చేసుకోగ, ఆయన యొక్క ఆరోగ్య విషయాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను విషయాలపై కూడా స్థానిక నాయకులతో మాట్లాడారు. ఆయన వెంట ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బీన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షులు ధనుంజయ్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్, కాంగ్రెస్ బోధన్ యూత్ అధ్యక్షులు కార్తీక్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్ కుర్మే శీను, ఎంపీడీవో కమలాకర్, పి ఆర్ డిఈ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఓడెక్క మోహన్, నరసయ్య, శ్రీనివాస్, రవి గౌడ్, నితిన్, కుదుస్, యోగేష్, పౌలు, వెంకట్, అనిల్, సాయ గౌడ్, షబ్బీర్, సద్దాం, శ్రీకాంత్, సాయిలు, గంగా కిషన్, హన్మండ్లు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు ఏర్పాటు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో మౌలిక వసతుల ఏర్పాటుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని, జిల్లా ఇంటర్ విద్యాశాఖ ప్రత్యేక అధికారి ఒడ్డెన్న చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు ఈ విద్యా సంవత్సరం బైపీసీ కోర్సును కేటాయించడం జరిగిందని, భవిష్యత్తులో కళాశాలకు మరిన్ని కోర్సులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి రమాదేవి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు చింతనూరి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గురువారం గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించాడు. ఈ సందర్భంగా కిష్టయ్య మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గుండె నిబ్బరంతో ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## అధిక వడ్డీ వేధింపులు తాళలేక మహిళ బలత్మరణం

**- ప్రాణం విలువైనది..ఆత్మహత్య సరికాదు**

**- ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్**

**సూర్య ఆర్మూర్ ప్రతినిథి**



మనిషి ప్రాణం ఎంతో విలువైనది, బలత్మరణాలకు పాల్పడడం సరికాదని ఆర్మూర్ సిఐ సత్యనారాయణ గౌడ్ సూచించారు. అధిక వడ్డీలతో వేధించే వారి పట్ల కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. ఆర్మూర్ పట్టణం లోని రాజరాం నగర్ కాలనీలో నివాసముంటున్న నీరుగంటి శశికళ (40) అనే వివాహిత మహిళ అధిక వడ్డీల బాధను తట్టుకోలేక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయమై మృతురాలి కుమారుడు యోగేశ్వర్ పోలీసుల కిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పూసల కులానికి చెందిన మహిళ వృత్తిరీత్యా బట్టలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తోంది. అయితే రాజారాం నగర్ కాలనీకి చెందిన గంధం శ్రీనివాస్ వద్ద 15 వేల రూపాయలు వడ్డీకి తీసుకుంది. కాగా ఇప్పటివరకు 36 వేల రూపాయలు వడ్డీ తో సహా కట్టినప్పటికీ ఇంకా అసలు డబ్బు కట్టుమని వేధింపులకు గురిచేశాడు. అధిక వడ్డీల బాధను భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా అధిక వడ్డీతో వేధింపులకు గురిచేసిన గంధం శ్రీనివాస్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ పలు సూచనలు చేశారు. ఎవరైనా వ్యాపారులు అధిక వడ్డీలతో వేధిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాణం ఎంతో విలువైనదని దానిని పోగొట్టుకోవద్దు అంటూ సలహా ఇచ్చారు.

## గ్రామాల్లో పర్యటించిన ఎంపీడీవో

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని కొండాపూర్, ఆరుగొండ గ్రామాల్లో వన మహోత్సవం కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొత్తం 2000 మొక్కలు నాటేలా గుంతలు తీయాలని నిర్ణయించి, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవసరమైన సూచనలు జారీ చేశారు. వేసవిలో మొక్కలకు గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీరు అందించాలని, ఎండిపోయిన మొక్కలకు బదులుగా కొత్త మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కల రక్షణ కోసం వాచర్ను నియమించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న బేస్మెంట్ స్థాయి ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, బిల్లుల మంజూరుకు పరిశీలనలు చేశారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఒక్కరికి తీవ్ర గాయాలు

**సూర్య - మోపాల్**

మోపాల్ మండల్ కంజర గ్రామములో రోడ్డు పక్కన గడ్డిలో ఉన్న బిడర్ రాయి గమనించకుండా దాని మీదుగా ట్రాక్టర్ వెళ్లడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న గంగారాం (45) ఇంజన్ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. చికత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రయివేట్ అస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం పై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

## రామాలయ నిర్మాణానికి దాతల విరాళం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి బిక్కనూర్ కు చెందిన వెంకట సుబ్బారావు 11 వేల రూపాయలు, పబ్బా కృష్ణమూర్తి 11 వేల రూపాయలు, ఈర గోపాల్ 11 వేల రూపాయలు, రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన బోరెడ్డి అంజిల్ రెడ్డి 11 వేల ఒక వంద 16 రూపాయల విరాళాన్ని గురువారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు, మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్లోని అయోధ్య రామ మందిర స్ఫూర్తితో గ్రామంలో దాతల సహాయంతో రామాలయాన్ని నిర్మిస్తున్నట్లు భక్తులు రామాలయ నిర్మాణంలో తమ వంతుగా ఆర్థిక సహాయాలు అందజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు సందుగారి రవీందర్ రెడ్డి ఉన్నారు

## విద్యార్థులకు రెండు వేల పుస్తకాలు అందచేత

**సూర్య - మోపాల్**

మోపాల్ మండల్,  బోర్గం  (పి)  జెడ్పి ఎచ్ ఎస్ లో గాదె సతీష్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు వేల రాత పుస్తకాలను అందచేశారు. తనకుర్ద్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీ కావ్య విద్య విషయక సమాఖ్య ఆధ్వర్యంలో రాత పుస్తకాలు అందచేశారు. ప్రధానోపాధ్యాయులు శంకర్, దేవానంద్, దాతలు మధుసుదన్, లింగం, గాదె సతీష్, ట్రస్ట్ ప్రతినిధులు రాజేశ్వర్, నరేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## మనస్థాపనికి గుర్రై గడ్డి మందు తాగిన వ్యక్తి

**సూర్య - మోపాల్**

మోపాల్ మండల్ అమ్రాబాద్ గ్రామ పంచాయితీ పరిధి లోని గుండ్యా నాయక్ తండాకు చెందిన ప్రకాష్ (40) కుటుంబ కలహాలతో మంగళవారం రాత్రి గడ్డి మందు తాగారు. బంధువులు, కుటుంబ సభ్యులు, తెలిపిన వివరాల ప్రకారం ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లి వచ్చిన ప్రకాష్ గత కొంత కాలంగా స్థానికంగా వ్యవసాయ కూలీ పనులు చేసుకొని కుటుంబంతో ఉంటున్నాడు. ఇటీవల తరచూ కుటుంబ కలహాలు జరుగుతుండంతో మనస్థాపనికి గుర్రై గడ్డి మందు తాగారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.

## పాఠశాలకు బెంచీలు అందజేత

**సూర్య - మోపాల్**

మోపాల్ మండల్, మంచిప్ప జెడ్పి ఎచ్ ఎస్ పాఠశాలలో 2005- 06, విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు బుధవారం 10 బెంచీలు అందచేశారు. పాఠశాల ఇంచార్జ్ ప్రాథనోపాధ్యాయుడు సాయిలు ఉపాధ్యాయులు దేవేందర్, శ్రీధర్, వేణు, పూర్వ విద్యార్థులు సుమన్, సంధ్య, లింగం తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎమ్మెల్సీ**

**సూర్య- బిక్కనూర్**



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బోధిస్తున్న ఉపాధ్యాయినీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి ఆర్ టి యు ఎల్లప్పుడూ ముందుంటుందని, కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో పనిచేసే ఉపాధ్యాయురాలుకు సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కుశాల్, ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు గిరిధర్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రత్యేక అధికారిని హరిప్రియ, ఉపాధ్యాయినీలు, పి ఆర్ టి యు బాధ్యులు ఉన్నారు.

# ఏకగ్రీవంగా ఎల్లారెడ్డి ముదిరాజ్ మండల అధ్యక్షుడిగా కొండం గారి (ప్యాలల) రాములు..!

## - జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్ ముదిరాజ్

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని బాలగౌడ్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన ఎల్లారెడ్డి మండల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొట్టు విట్టల్ ముదిరాజ్ హాజరైనారు డాక్టర్ బట్టు విట్టల్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘ సభ్యులను ఉద్దేశించి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ముదిరాజ్ మండల అధ్యక్షుడిగా (కొండం గారి) ప్యాలాల రాములు,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, దుద్దుల సాయిరాం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, నీల సిద్ధిరాములు, జక్కుల అశోక్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అలాగే యువజన విభాగంలో కిరణ్ తేజ అధ్యక్షుడిగా, నీల రవి, జనుముల పోచయ్య, బద్దుల రాములు, క్యాస రామేశ్వర్ ఉపాధ్యక్షులుగా, కంచుమల్లె మహేందర్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఒకొక్కరు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్లారెడ్డి ముదిరాజ్ మండల అధ్యక్షుడు కొండం గారి (ప్యాలల) రాములు మాట్లాడారు ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఎదగాలంటే రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగా మారడం మానివేయాలని, నాయకత్వ లక్షణాలను పెంచుకొని స్వీయ చైతన్యం పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక్క ఓటుతోనే మన లక్ష్యాలు సాధించవచ్చు. మన నాయకుడిని గెలిపించుకుంటేనే మన భవిష్యత్తు బాగుంటుంది. ముదిరాజ్ కులస్తుల మధ్య ఏవైనా మనస్పర్ధలు ఉంటే కూర్చొని సామరస్యంగా పరిష్కరించుకోవాలి. అంతే తప్ప విద్వేషాలతో మరొకరికి అవకాశాలు కల్పించకూడదు, అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మర్రి బాలకిషన్ ముదిరాజ్, జిల్లా స్థాయి నాయకులు సొసైటీ చైర్మన్ ఏగుల నరసింహులు ముదిరాజ్, మాజీ సొసైటీ చైర్మన్ బోండ్ల సాయిలు ముదిరాజ్, విశ్వనాథం ముదిరాజ్, మర్రి సూర్యప్రకాశ్ ముదిరాజ్, గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వెలుట్ల సంతోష్ కుమార్ ముదిరాజ్, నీల రవి ముదిరాజ్, దుంపల ప్రశాంత్ ముదిరాజ్, రాజు ముదిరాజ్ , మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ లు ఉద్దేశించి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ. ముదిరాజ్ సంఘాల ద్వారా సమన్వయం, చైతన్యం పెరిగేలా చూడడమే మా ధ్యేయం అని ముదిరాజ్ మహాసభ లో తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ బిడ్డలే గెలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ బిడ్డలు హాజరైనారు.





# దాడులకు భయపడను నిలదీస్తూనే ఉంటా

## - ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**సూర్య వేల్పూర్**



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై ప్రజలకు చేస్తున్న మోసాలపై నిలదీస్తూనే ఉంటానని ప్రజల కోసమే తన పోరాటమని తాటాకు చప్పులకు భయపడేది లేదని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై మండి పడ్డారు .చేతగాని హామీలను ఇచ్చి నెరవేర్చని హామీలపై నిలదీయడం తప్పు కాదని అది ప్రజాస్వామ్యంలో ఒక భాగం అని ఆయన అన్నారు. నేను నిలదీసిన మాపై దాడులు చేయడం అప్రజ సామ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నుంచి ప్రజలకు చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మధ్య చూపి ంచాలని మా కార్యకర్తలు కోరుకున్నారే తప్ప దాడికి పాల్పడలేదని అన్నారు దొంగ చాటుగా వచ్చి మళ్లీ టిఆర్ఎస్ పార్టీని బదనాం చేయాలని ప్రయ త్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నో ఉద్యమ తాగాల ఫలితంగా ఏర్పడిందని ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుం చుకొని ముందుకు సాగాలని అన్నారు. కేవలం బాల్కొండ నియోజకవర్గం లోని ఒకే గ్రామంలో చేయని పనులపై నిలదీసినందున ఇంత ఆత్రుత అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రమంతటా చేయని సంక్షేమ పథకాలపై నిలదీస్తే ఏ విధంగా ఉంటుందని వారి ఊహకే వదిలేస్తున్నామన్నారు . తెలంగాణ కోసం ప్రాణాలర్పించినామని ఇది ఒక్కసారి గుర్తుంచుకుంటే చాలా మంచిదని కాంగ్రెస్ నాయకులకు ఇతర పలికారు.

# నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి సన్మానం

**సూర్య- నవీపేట్**



బంజారా సేవా సంఘం మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన బాదావత్ గణేష్ ను గురువారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. బంజారుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గణేష్ తెలిపారు. బిజెపి మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ లో చురుకుగా పాల్గొంటూ, నవీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గా కొనసాగుతున్న సందర్భంలో బంజారా సేవా సంఘం ఆది నాయకత్వం గణేష్ సేవలను గుర్తించి బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్, భూషణ్, ఆనంద్, నాగభూషణం, రాము, బాలగంగాధర్, యువమో ర్చా మండల అధ్యక్షులు బండారి రాజశేఖర్, బట్టల గంగాధర్, గోపాల్, యోగేశ్వర్, కులకర్ణి బాను తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడితే సహించేది లేదు

## - సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య- నవీపేట్**



మహిళా సంఘాలలో అవినీతికి పాల్పడే వారిపై చర్యలు తప్పవని, అధికారు లందరూ మండల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1145 మహిళా సంఘ సభ్యులకు 1,23,59,498 రూపాయలు ఏప్రిల్ 2024 నుండి ఆగస్టు 2024 వరకు వడ్డీ రాయితీ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మహిళా సంఘాలలో మహిళల కోసం ఏం చేస్తున్నారని ఏపిఎం భూమేశ్వర్ గౌడ్ ను ప్రశ్నించారు. మహిళా సంఘాలలో సీఏలతో పాటు వివోఏలు అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అవసరమైతే ఆర్ఆర్ యాక్ట్ ద్వారా రికవరీ చేయాలని ఆర్డీవోకు చూపించారు. రైతులు ఫామాయిల్ సాగుపై దృష్టి సారించాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని కేవలం ఏడాదిన్నరలో చేశామని గుర్తు చేశారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కొత్త రేషన్ కార్డులు స్థానికులకు మాత్రమే ఇవ్వాలని బయట నుండి వచ్చిన వ్యక్తులకు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి అధికారులు ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియానికి 50 వేల రూపాయలు అందజేత

**సూర్య బాల్కొండ ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్, బిజెపి నాయకులు ముస్కు భూమేశ్వర్ 'భూదేవ్ ఇండోర్ స్టేడియం' కొరకు గతంలో మాట ఇచ్చిన విధంగా రూ.50,000/ రూపాయల నగదును ఇండోర్ స్టేడియం కమిటీ సభ్యులకు గురువారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ అధ్యక్షులు కబడ్డీ గంగాధర్ ఆధ్వర్యంలో భూమేశ్వర్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అకాడమీ కార్యదర్శి దినేష్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగరాజు, సీనియర్ క్రీడాకారులు రఘు, గిరి, జనార్ధన్, మణికాంత్, మణిదీప్, నవీన్, లింగం, మహేష్ యాదవ్, కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -ఎంపీఓ మలహరి

**సూర్య,లింగంపేట్**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీఓ మలహరి సూచించారు. ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్,కన్నాపూర్, సూరాయిపల్లి,జగదాంబ తండా, సందర్శించారు. గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయించారు. శానిటేషన్ పనులు పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని లబ్ధిదారులకు సూచించారు. పంచాయతీ కార్యాలయాన్ని సంద ర్శించి ఆదాయ, వ్యయాల రికార్డులు పరిశీలించి శానిటేషన్ పై శ్రద్ధ పెట్టా లన్నారు. కన్నాపుర్ పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతు వర్షా కాలం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరా లు శుభ్రంగా ఉంచుకునేల తల్లి దండ్రులకు అవగాహన కల్పించానన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు అశ్వక్,ఓం ప్రసాద్, సౌమ్య,శివ ఉన్నారు.

# నాగిరెడ్డి పేట్ కు 78 కొత్త రేషన్ కార్డులు మంజూరు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలానికి 78 కొత్త రేషన్ కార్డులు మంజూరైయ్యాయని తహసీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరులో భాగంగా మండలానికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందని ప్రస్తుతం మండలానికి 78 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయినట్టు ఆయన తెలిపారు. త్వరలోనే ఈ కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మండల వాసులు

**సూర్య- నవీపేట్**



బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రామ చంద్రరావు ను మండలానికి చెందిన బిజెపి కార్యకర్తలు హైదరాబాద్ తన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేసేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ్ చరణ్ యాదవ్, బునాది ప్రవీణ్, శివ, ప్రేమ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య రెంజల్**

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను పట్టుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ కథను మేరకు వివరాల్లోకి వెళితే మండలంలోని నీలా పేపర్ మిల్ శివారులో అక్రమంగా తరలిస్తున్నటువంటి ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. హంగర్గ శివారు నుండి నుండి పేపర్ మిల్ మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి, ట్రాక్టర్ యజమాని మరియు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్ట్

**సూర్య - నిజాంసాగర్**



బాన్సువాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కామారెడ్డి, బాన్సువాడ ఎక్సైజ్ అధికారులు గురువారం నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లో దాడులు నిర్వహించారు. నర్సింగ్ పల్లి చౌరస్తా (నిజాంసాగర్), మహ్మద్ నగర్ శివారులో గంజాయి తరలిస్తున్న ఇద్దరిని పట్టుకున్నారు. నర్సింగ్ పల్లి చౌరస్తాలో రిషికేష్ వద్ద 900 గ్రాముల గంజాయి, స్కూటీ మొబైల్ ఫోన్, మహమ్మద్ నగర్ శివారు లింగం వద్ద 800 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్ పట్టుకున్నారు. దాడుల్లో డీటీఎఫ్ సిఐ సుందల్ సింగ్, బాన్సువాడ ఎక్సైజ్ సిఐ యాదగిరి రెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్, కానిస్టేబుళ్ళు శ్రీకాంత, నాగరాజు, రూపేష్, సందీప్, విజయ, నవీనరెడ్డి, ఆమోస్, అభిషేక్, సరిత ఉన్నారు.

# నీరా పాయింట్ కలేనా !

## - పల్లెల్లో ఏరులై పారుతున్న కల్తీకల్లు

**సూర్య -బాన్సువాడ.**

కల్తీ కల్లు అరికట్టడానికి, స్వచ్ఛమైన కల్లు (నీరాను ) ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలు రాయితీలను కల్పిస్తుంది. పట్టణాల్లో నీరా పాయింట్లు ఏర్పాటుకు సన్నాహాలు కూడా జరుగుతున్నాయి. ఈతవనాలు పెంచుకున్నాను, అమ్ముకోవడానికి అధికారి కంగా అనుమతి ఇవ్వమని ఒక గీత కార్మికుడు విజ్ఞప్తి చేస్తున్న, నిబంధనలకు విరుద్ధమంటూ లైసెన్స్ ఇవ్వలేమంటూ అధికారులు మొండిచేయి చూపుతున్నారు. బాన్సువాడ మండల మొగులాన్ పల్లి శివారులో విట్టల్ గౌడ్ అనే గీత కార్మికులు తన స్వంత వ్యవసాయ భూమిలో 15 సంవత్సరాల క్రితం 1200 ఈత చెట్లను నాటారు. సొంత ఖర్చుతో 700 చెట్లు, ప్రభుత్వం 500 చెట్లను మంజూరు చేయడంతో అప్పట్లో ఈతవనాలను నాటి, నేటి వరకు సంరక్షించు కుంటూ వచ్చారు. ప్రస్తుతం ఈత వనాలు ఈతకు అనుకూలంగా మారాయి. బాన్సువాడ శివారు ప్రాంతంలో అక్కడక్కడ ఈత చెట్లు తప్ప, పెద్ద ఎత్తున ఈత వనాలు లేవు. విటల్ గౌడ్ నాటిన 1200 చెట్లు ఒకేచోటదర్శనమిస్తున్నఅధికారులుచలించడం లేదు. ఈ ప్రాంతంలో కల్లుగీత సొసైటీ ఉంది కాబట్టి, ప్రత్యేకంగా లైసెన్స్ ఇవ్వలేమని తెల్చి చెప్తున్నారు. దీంతో ఈ ప్రాంతంలో నీరా పాయింట్ కలేనా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### పల్లెల్లో కల్తీ కల్లు ..

గ్రామీణ ప్రాంతాల్లో కల్తీకల్లు నిస్సందేహంగా ఏరులై పారు తుంది.కాయకష్టం చేసుకునే సగటు మనిషి కష్టాన్ని మర్చిపోవడానికి కల్లు సేవిస్తూ



ఉంటారు. అరికట్టాల్సిన అధికారులే ప్రోత్సహిస్తున్నారు. ప్రతి గ్రామంలో కల్లు దుకాణాలు ఉన్నాయి. ఎక్కడ కూడా స్వచ్ఛమైన కల్లు దొరకని పరిస్థితి నెలకొంది. నిషేధిత అల్ప్రాజో లం ఇతర మత్తు పదార్థాలు వినియోగించి కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారు. ఈ కల్లు తాగి బానిసగా మారి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. మరి కొందరు దీర్ఘకాలిక వ్యాధి బారిన పడుతున్నారు. అయినా కల్తీ కల్లు తయారీకి మాత్రం అడ్డుకట్ట పడతలేదు. కల్లు బాధితులు సైతం కల్తీ కల్లుకు బానిసై,స్వచ్ఛమైన కల్లు వైపు మొగ్గు చూపడం లేదు.కల్తీ కల్లు తయారీలో ముస్తేదారులు సిండికేట్లుగా మారి కల్లు ఎక్కువగా విక్రయించాలానే దురుద్దేశంతో మోతాదుకు మించి మత్తుపదార్థాలు కలుపు తుండడంతో పలువురు ప్రాణాల మీదికి వచ్చిన సందర్భాలున్నాయి. గతంలో బాన్సువాడ, ఎల్లారెడ్డిలో కల్తీకల్లు తాగి 100 మంది వరకు ఆసుపత్రి పాలయ్యారు. అప్పట్లో కల్లు దుకా ణాల్లో తనిఖీలు చేసి హడావుడి చేసిన ఎక్సైజ్ అధికారులు ఆ తరువాత పట్టించుకోవడం లేదు. ఫలితంగా కల్తీకల్లు తయారీ యథేచ్ఛగా సాగుతోంది. ముఖ్యంగా ప్రాణాలకు అత్యంత ప్రమాదకరమైన



అల్ప్రాజోలం, క్లోరో హైడ్రేట్, యూరియా, షాక్రిన్ తదితర రసాయనాలను కలిపి కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారు. దీనికి బానిసలుగా మారిన వారికి దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమి స్తున్నాయి. నరాలు, మెదడు సంబంధిత వ్యాధులతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. కల్తీ కల్లు ఘటనలు వెలుగుచూసిన ప్రతీసారి ఎక్సైజ్ అధికారులు మొక్కుబడి తనిఖీలు చేపడుతున్నారు. అనంతరం చూసీచూడనట్లుగా వదిలేస్తున్నారు. కల్తీకల్లు దొరికినప్పుడు శాంపిల్లను ల్యాబ్ పంపించి, చేతులు దులుపుకుంటున్నారు...నెలవారీ మామూళ్లు.. సంబంధిత అధికారులు నెలవారి మామూలు తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలకు సంబంధించి కల్లు వ్యాపారులకు ముందస్తుగానే సమాచారం ఇచ్చి జాగ్రత్త పడేలా చేస్తున్నారని విమర్శలు వెలు వెత్తుతున్నాయి.బాన్సువాడ మండలం మొగులన్ పల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు మాత్రం స్వచ్ఛమైన కల్లు విక్రయిస్తానని ఎక్సైజ్ అధికారుల చుట్టూ తిరుగుతున్న లైసెన్స్ మాత్రం ఇవ్వడం లేదు .కల్తీ కల్లు విక్రయించే ముస్తేదారులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు లేకపోలేదు.కల్తీ కల్లు విక్రయించే వారికి నిబంధనలు వర్తించవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈత వనాలు పెంచుకున్న విట్టల్ గౌడ్ కు మానవతా దృక్పథంతో నైనా లైసెన్స్ మంజూరు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బావితరాల భవిష్యత్ కు కాలుష్యరహిత సమాజాన్ని నిర్మిద్దాం

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సారంగాపూర్ అర్బన్ పార్కులో అటవీశాఖ అధికారులు నిర్వహించిన 76వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని అన్నారు.మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకం అని అటువంటి పర్యావరణం మొత్తం నేడు కాలుష్యం అవుతుందని అన్నారు.హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందని ఔషధ గుణం ఉన్న చెట్లు అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్లం అని కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళిసిన పరిస్థితి ఉందని అన్నారు.కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు RSS వంటి సంస్థలు పెరుగుతున్న



జనాభా, తరుగుతున్నా ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం అని దీని ప్రభావం పర్యావరణం పై పడుతుందని 2018 సంవత్సరం ఆగస్టు 15 నుండి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషధ మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా అమ్మ పేరు మీద మొక్క నాటలని పిలుపునివ్వడం జరిగిందని,పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యం అని పేర్కొన్నారు.అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగాలుగుతామని బావి తరాలకు కాలుష్యం రహిత సమాజాన్ని అందించగలుగుతాం అన్నారు.ఈ 76వ వన మహోత్సవం సందర్భంగా అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంల చేపట్టి పర్యావరణాన్ని కాపాడలని పిలుపునిచ్చారు,ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లు వృక్షో రక్షతి రక్షిత : అంటే వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయని తెలియజేసారు.అనంతరం పాఠశాల విద్యార్థులు, అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధాకర్ DFO , సంజయ్ FRO ,రవిమోహన్ FRO, రాధికా FRO , గ్రీన్ జనార్ధన్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పుట్ట వీరేందర్, ఆనంద్, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరటి పండ్లు పంపిణీ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఓదెల గ్రామానికి చెందిన ఎంబడి శ్రీకాంత్, మెట్ పల్లి గ్రామానికి చెందిన ఇనుకొండ రఘు ల జన్మదినం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థిని, విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా జన్మదినం, పెళ్లి రోజులు ఏదైనా సందర్భంగా ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకొనుట కోసం 9908440540, 9989737010 నెంబర్లలో మమ్మల్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి, పి.ఎస్.హెచ్.ఎం వసుమతి, ఉర్దూ మీడియం హెచ్ఎం సాబాత్ సమీరా, ఉపాధ్యాయులు బాలాజీ, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గొనెల సమ్మన్న ముదిరాజ్, సభ్యులు బండారి సందీప్, గంధం సుమన్, తీగల శ్రీనివాస్, మార్త రాజేష్, మధ్యాహ్న భోజనం నిర్వాహకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సమావేశం

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సమావేశం గురువారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. సలహా సంఘం చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం కన్వీనర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ మరియు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ పి వెంకటేశ్వర్ సలహా సంఘం సభ్యులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కామారెడ్డి కి సంబంధించినటువంటి వివిధ విభాగాల అధిపతులు ,ఆర్.ఎం.ఓ.లు మరియు వైద్యులు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రెడ్ క్రాస్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ,ఐ. ఎం.ఏ. అధ్యక్షులు , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు టీ.జీ.ఎం.ఎస్. ఐ.డి. ఎస్. అధికారులు ఇతర వైద్యులు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు .ఇట్టి సమావేశంలో రోగులకు అందించవలసిన సేవల గురించి మెరుగైన వైద్య సేవలు అందించడానికి కావలసిన మరియు చేపట్టవలసిన చర్యల గురించి చర్చించడం జరిగింది. ఆసుపత్రికి అవుట్ పేషెంట్ రోగులు రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రదేశం ఇరుకుగా ఉన్నందున దీనికోసం ప్రత్యేకంగా ఒక షెడ్డు ఏర్పాటు చేయడానికి తీర్మానం చేయడం జరిగింది మరియు రోగుల నమోదు ప్రక్రియ కోసం కావలసిన కంప్యూటర్, ఇతర సామాగ్రి ఏర్పాటు చేయాలి అని తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంఘం నాయకులు మహిళా మండలి అధ్యక్షులు ఇతర సలహా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెన్నెని సుగుణ మృతికి కాంగ్రెస్ నేతల పరామర్శ

**సూర్య కరీంనగర్**



మాజీ మంత్రి మెన్నెని సత్యనారాయణ రావు సతీమణి మెన్నెని సుగుణ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు హైదరాబాద్ లో గురువారం నిర్వహించబడ్డాయి. అనంతరం కాంగ్రెస్ నాయకులు బంజారా హిల్స్ రోడ్ నంబర్ 12, ఎమ్మెల్యే కాలనీ లోని ఏం ఎస్.ఆర్. నివాసానికి వెళ్లి, వారి మనుమడు టీపీసీసీ అధికార ప్రతినిధి మెన్నెని రోహిత్ రావుని కలుసుకుని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజొద్దీన్ పరామర్శించగా, ఆయనతో పాటు మహమ్మద్ అమీర్, అబ్దుల్ రహేమాన్, సిరిపురం నాగ ప్రసాద్, కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి గౌడ్, సయ్యద్ ఖమరుద్దీన్, లావణ్య, చంద్రయ్య, బి. తిరుపతి గౌడ్, సత్తు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ మండలంలో అక్రమ ఇసుక రవాణా

**- 4 వాహనాలు స్వాధీనం, 6 మందిపై కేసు**

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, రెండు బొలెరో పికప్ వాహనాలను పోలీసులు పట్టుకున్నారు.గురువారం ఉదయం నిర్వహించిన దాడిలో వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండటాన్ని గుర్తించిన పోలీసులు, డ్రైవర్లు మరియు ఓనర్లపై కేసులు నమోదు చేశారు.నిందితులను గీకురు అజయ్ (32), గూడెల్లి అనిల్ (28), అలువల కిషన్ (37), కర్ర రాజు (25), కనకుంట్ల వినయ్ (23), బొంగోని రమేష్ (45)గా గుర్తించారు.వాహనాలు స్టేషన్‌కు తరలించి, తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎల్ఎండి కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

